www.vaarthavedhikasurya.com
RNI NO :TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
సొల్లేటి గోవర్ధనాచారి 9848246781
పొలోజు శ్రీనివాసాచారి 9985389183

| తెలంగాణ TELANGANA | సంపుటి : 1 VOLUME : 1 | సంచిక : 254 ISSUE : 254 | సోమవారం, ఫిబ్రవరి 9, 2026 MONDAY, FEBRUARY 09, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|




# స్కీమ్‌లన్నీ బంద్ అన్నీ స్కామ్ లే...

- రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి
- రేవంత్ పాలనలో చెప్పుకోదగ్గ ఒక్క పని చేయలేదు
- సీఎం నోటి నుంచి వచ్చేవన్నీ బూతులే..
- కేసీఆర్ రాష్ట్రాన్ని తెచ్చి అభివృద్ధి చేశారు
- మాకు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదు
- ఓటు అనే కొరడాతో కాంగ్రెస్ బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి హరీష్ రావు
- పటాన్ చెరు, జహీరాబాద్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీల్లో రోడ్ షో లు

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :**

రేవంత్ రెడ్డి వచ్చాక దోమల నివారణకు ఫాగింగ్ లేదు గానీ.. పాలనలో అంతా ఫ్రాడింగ్ నడుస్తోందని, గల్లీల్లో మురుగు నీరు పారుతుంటే.. ముఖ్యమంత్రి నోటి నుంచి అంతకంటే దారుణమైన మురికి మాటలు వస్తున్నాయని మాజీమంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన పటాన్ చెరు, జహీరాబాద్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించి రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారిందన్నారు. గల్లీల్లో వీధి దీపాలు మార్చడం లేదు గానీ.. రేవంత్ రెడ్డి భాష మాత్రం వీధి రౌడీలా తయారైందని విమర్శించారు. ఒక ముఖ్యమంత్రి ఉండాల్సిన పద్ధతి ఇదేనా? ఇంత వెకిలిగా ప్రవర్తించడాన్ని మీరు మెచ్చుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ దద్దమ్మ పాలనలో కేసీఆర్ కష్టపడి కట్టిన మిషన్ భగీరథను కనీసం నడిపే తెలివి కూడా లేకపోయిందని, రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు

మిగతా 2 లో







- ఏక్యూఐ ప్రమాణాలను దాటేసిన పలు ప్రాంతాలు
- దక్షిణాది మెట్రో నగరాలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో గణాంకాలు విడుదల చేసిన పీసీబీ
- ఆందోళనకు గురవుతున్న నగరవాసులు
- గతేడాది ఒక్కరోజు కూడా స్వచ్ఛమైన గాలి రికార్డు కాని వైనం
- ఏడు ప్రాంతాలను 'హాట్ స్పాట్'గా గుర్తించిన అధికారులు
- ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశముందంటున్న వైద్యులు

# కాలుష్య కోరల్లో.. హైదరాబాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :**

దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది.భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (PM-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది.గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు

మిగతా 2 లో





# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

## ఉత్తర తెలంగాణలో పతాకస్థాయికి ప్రచారం

- పుంజుకుంటున్న బీజేపీ,
- పట్టునిలుపుకునేందుకు కాంగ్రెస్ యత్నం
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సుమారు 35కు పైగా మున్సిపాలిటీలు
- ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- క్లీన్ స్వీప్ చేసేందుకు 'హస్తం' వ్యూహాలు
- తీవ్ర నైరాశ్యంలో బీఆర్ఎస్
- ఇతర పార్టీల వైపు ద్వితీయశ్రేణి నాయకులు

**కరీంనగర్, అదిలాబాద్, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :**

ఉత్తర తెలంగాణలోని అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ఉమ్మడి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే, ఈ ప్రాంతంలో బీజేపీ బలంగా పుంజుకోగా, అధికార కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే, గత దశాబ్ద కాలంగా ఈ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు తీవ్రమైన నైరాశ్యంలో కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వం

మిగతా 2 లో

# కాలుష్య కోరల్లో.. హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి**

కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం–10 స్థాయి గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం.నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్–కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్–అమీర్‌పేట, నాంపల్లి–చార్మినార్, మెహిదీపట్నం–హైటెక్‌సిటీ–కూకట్‌పల్లి, సికింద్రాబాద్–సైనిక్‌పురి, ఎల్‌బీనగర్–కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం–10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

# ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక కేటీఆర్ హస్తం

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :** కేటీఆర్ తన స్థాయిని దిగజార్చుకున్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం జరిగితే దాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేసుకు ముడిపెట్టి కేటీఆర్ మాట్లాడారని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బిఆర్ఎస్ వీపు చింత పండు చేస్తారని కేటీఆర్ కు అర్థం అయింది. రేవంత్ రెడ్డిపై విష ప్రచారం చేస్తే ఓట్లు వస్తాయని కేటీఆర్ చిల్లర ప్రచారం చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ టేపులు,ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన వివరాలు ఫోరెన్సిక్ ల్యాబ్ లో ఉన్నాయి. ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక కేటీఆర్ హస్తం ఉంది ఏమోనని నాకు అనుమానం కలుగుతోంది. అందుకే ముందే వచ్చి కేటీఆర్ రేవంత్ రెడ్డిపై అబాండాలు వేశారని అన్నారు. మీ చరిత్ర గతంలో తెలంగాణ ప్రజలు చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోగానే ఎస్.ఐ.బి.ఆఫీస్ లో సీసీ కెమెరాలు బంద్ చేసి ఇజ్రాయిల్ నుంచి తెచ్చిన పరికరాలు,ఫైల్స్ మొత్తం ధ్వంసం చేశారు.మూసీ నదిలో పారేశారని అన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ వెనుక కుట్ర ఉంటే అది కేటీఆర్ వైపు నుంచే ఉంటుంది.

ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ కుటుంబం విచారణ ఎదుర్కొంటుంది. నువ్వు నీ బావ ఇద్దరూ కలిసి పొద్దున ఒకరు,మధ్యాహం ఒకరు,సాయంత్రం ఒకరు ప్రెస్ మీట్, ట్విట్టర్,చిట్ ఛాట్ పేరుతో ప్రజలను చీట్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. తెలంగాణ ప్రజలను క్షమించమని కేటీఆర్ కుటుంబం ప్రజలను అడగాలి. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ చేశారు. తెలంగాణ ప్రజలను ఓట్లు అడగడానికి మీకు సిగ్గు,శరం ఉండాలని అన్నారు.

# ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగురవేద్దాం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని మల్ శెట్టి గూడ శేరిగూడ లోని 14,15,16 వార్డులలో 1500 మందికి పైగా ఓటర్లతో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామా మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ 14,15,16 వార్డుల అభ్యర్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళా ఓటర్లు, యువకులు పాల్గొన్నారు.

# స్కీమ్‌లన్నీ బంద్

# అన్నీ స్కామ్ లే...



**మొదటి పేజీ తరువాయి**

స్కీంలు బంద్ అయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు స్కాంలు మాత్రం ఫుల్లుగా నడుస్తున్నాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదు.. గొప్పగా చెప్పుకోవడానికి ఒక్క పని లేదన్నారు. అందుకే కేసీఆర్ మీద విషం చిమ్మే మాటలు మాట్లాడుతున్నాడని, రేవంత్ పాలనలో పిచ్చితనమే తప్ప పచ్చదనం ఎక్కడా లేదని పేర్కొన్నారు. తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్ గారిని పట్టుకొని, కనీస గౌరవం, నీతి లేకుండా మాట్లాడుతున్నాడని, కేటీఆర్ కు ఇంగ్లీష్ వచ్చని తిడతాడు, నా పొడుగును చూసి నన్ను తిడతాడు. అసలు ముఖ్యమంత్రి అంటే ఇలాగేనా ఉండేది? అని విమర్శించారు. అతి నీచమైన బూతులు మాట్లాడిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించుకున్నాడు. చరిత్రలో ఎవరైనా నిలవాలి కానీ.. ఇలా రేవంత్ రెడ్డిలా చరిత్రహీనుడిగా మిగిలిపోకూడదన్నారు. రేవంత్ రెడ్డికి మున్సిపల్ శాఖ కూడా ఉంది. కానీ ఆయన నోరు కచ్రా .. ఆయన చూస్తున్న మున్సిపాలిటీల్లోనూ అంతా కచ్రానే అని వ్యంగ్యాస్త్రలు సంధించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసి చూపించారని,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాలు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ వచ్చాక అవన్నీ బంద్ అయ్యాయని తెలిపారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ. 200 కోట్లు ఖర్చు చేశామని, బాగారెడ్డి ఫ్లై ఓవర్ వేయించాం, గల్లీ గల్లీలో రోడ్లు వేయించామని గుర్తు చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు పనుల నాణ్యత చూడటానికి సైకిల్ మీద తిరిగిన రోజులు ఉన్నాయని, కాంగ్రెస్ వచ్చాక జహీరాబాద్ లో ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లుగా తయారైందని, ఒక్క పని కూడా చేయలేదని పేర్కొన్నారు.

తులం బంగారం ఏమైంది అని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడు.. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైంది అంటే మాట్లాడడు. ప్రశ్నిస్తే మాకు నోటీసులు ఇస్తున్నాడని మండిపడ్డారు. నాకు నోటీసులు ఇస్తేనో, నా మీద కేసులు పెడితేనో పేదోళ్ల కడుపులు నిండుతాయా? మీరు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదని, మహాలక్ష్మి పైసలు వచ్చే దాకా మీ వెంట పడుతూనే ఉంటామని హెచ్చరించారు. కేటీఆర్ ను తిట్టే బదులు.. రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చాలని, ఈ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో ప్రజలు రేవంత్ రెడ్డికి వాతలు పెట్టాలని పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ నిలదీస్తేనే.. దిగివచ్చి అజారుద్దీన్ కు ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, మేము నియత్ ఉన్న వాళ్లమని, పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క హిందూ–ముస్లిం గొడవ జరగలేదన్నారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ కామ్.. బీఆర్ఎస్ కా నామ్ అని, కానీ ఎంఐఎం పార్టీ మహారాష్ట్రలో బీజేపీతో అంటకాగుతోంది. అక్కడ ఏకంగా మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీతో పంచుకుంది. అక్కడ బీజేపీతో కలిసి పని చేస్తూ.. జహీరాబాద్ లో లౌకికవాదం గురించి మాట్లాడితే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాండ్ పేపర్ రాసిచ్చి కూడా రెండున్నరేళ్లలో హామీలు అమలు చేయని వాళ్లు.. ఇప్పుడు మళ్లీ కొత్త బాండ్ పేపర్లు రాసిస్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. కొత్త పథకాలు ఇవ్వకపోగా ఉన్న పథకాలన్నీ బంద్ పెట్టారని, సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎగిరేది గులాబీ జెండానేఅని, జహీరాబాద్ లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు.

# కేసీఆర్ ది ఉద్యమ చరిత్ర, రేవంత్‌ది ద్రోహ చరిత్ర

## జై ఆంధ్రా అంటూ సద్ది కట్టిన దొంగ రేవంతు

## ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికిన పగటి దొంగ

## కేసీఆర్ మనోడు అయితే, రేవంతు మందోడు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :** పటాన్ చెరు నియోజకవర్గం, జిన్నారంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు మాట్లాడారు. ఎన్నికల సభల్లో ఎవరైనా ఏం మాట్లాడుతారు? రెండున్నరేళ్లలో ఇవి చేసినం, భవిష్యత్తులో ఇవి చేస్తం అని చెబుతుంటారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు. మున్సిపల్ ఎన్నికల ప్రచార సభల్లోనూ అదే రోత మురుగు పారిస్తున్నడు. మిర్యాలగూడ అయినా, నిజామాబాద్ అయినా, ఈరోజు పరిగి అయినా ఏం మాట్లాడుతడు రేవంత్ రెడ్డి కేసీఆర్ ను నిన్ను చీరుతా, పేగులు మెడలో వేసుకుంటా అని రంకెలు వేస్తున్నాడని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాష మంచిదా? రాజకీయాలు ఇంత హీనంగా ఉంటయి అనుకోరా? ఇయ్యాల పరిగిలో ఏమంటడు.. కేసీఆర్ మనోడు కాదు, పరాయోడు అట. పక్క రాష్ట్రం కోసం పని చేస్తడట. ఇంతకంటే దివాలాకోరుతనం ఉంటదా? ఎవరు మనోడు , ఎవరు మందోడో ప్రజలకు తెలియదా? కేసీఆర్ గారు ఉద్యమం పెట్టిన నాడు నువ్వు ఎక్కడున్నవు రేవంత్ రెడ్డి? కేసీఆర్ జై తెలంగాణ అంటే, రేవంతు జై సమైక్యాంధ్ర అన్నడు. యావత్ తెలంగాణ ఉద్యమం చేస్తుంటే తెలంగాణ ఉద్యమ కారుల మీదకు తుపాకీ ఎక్కు పెట్టినవు రేవంత్ రెడ్డి. సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేసీఆర్ గారు అహో రాత్రులు కృషి చేస్తుంటే మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు చంద్రబాబు డబ్బు సంచులు మోసినవు రేవంత్ రెడ్డి. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ పట్టపగలు దొరికిన దొంగవు నువ్వు. ఎవరు మనోడో, ఎవరు మందోడో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమ చరిత్ర కేసీఆర్ ది, తెలంగాణ ద్రోహ చరిత్ర రేవంత్ రెడ్డిది. తెలంగాణ ఉద్యమంలో నీది అదే ద్రోహ బుద్ధి, తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాక కూడా నీది అదే ద్రోహ బుద్ధని మండిపడ్డారు.

నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు పేరుతో మన గోదావరి నీళ్లను ఏపీ తరలించే కుట్రలకు సహకారం అందిస్తున్నడు. కృష్ణా జలాలు వినియోగించకుండా ఉద్దేశ్యపూర్వకంగా నీళ్లను కింద కు వదులుతున్నడు. చంద్రబాబు పంచ న చేరి తెలంగాణ నదీ జలాల హక్కు లను కాలరాస్తున్నడు. దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉన్నది రేవంత్ తీరు. ఈరోజు పరిగిలో సిగ్గులేకుండా రంగారెడ్డికి మేం నీళ్లు ఇవ్వలేదు అని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నడని అన్నారు.

# వరంగల్ సిగలో మరో మణిహారం

## ఈ నెల 28న.. నింగిలోకి దూసుకెళ్లనున్న 'రుద్రమ'రాకెట్

## వేదికగా మారనున్న హనుమకొండ హయగ్రీవాచారి మైదానం

## ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి నేతృత్వంలో రూపకల్పన

## వరంగల్ నిట్, 'కూడా' సహకారం

## ప్రయోగానికి ముందు అవగాహన సదస్సులు

**వరంగల్, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య** : చారిత్రక నగరిగా పేరొందిన ఓరుగల్లు నగర కీర్తి కిరీటంలో త్వరలోనే మరో మణిహారం చేరబోతోంది. ఇప్పటికే పలు పర్యాటక ప్రాంతాలతో విలసిల్లుతున్న... విద్యా, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందుతున్నఈ గడ్డ తొలిసారిగా ఒక మోడల్ రాకెట్ ప్రయోగానికి వేదికకానుంది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న నిర్వహించ తలపెట్టిన ఈ అద్భుత ఘట్టం, అటు విద్యార్థుల్లో ఇటు సామాన్య ప్రజల్లో అంతరిక్ష విజ్ఞానంపై సరికొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇస్రో స్పేస్ ట్యూటర్ , ఏటీడీఆర్ఎల్ వ్యవస్థాపకుడు శశాంక్ భూపతి నేతృత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్టుకు వరంగల్ నిట్ , కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నాయి. కాకతీయ వీరనారి రాణి రుద్రమదేవి సాహసానికి ప్రతీకగా ఈ మోడల్ రాకెట్‌కు 'రుద్రమ' అని నామకరణం చేశారు. ఈ నెల 28న హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం ఈ చారిత్రక ప్రయోగానికి వేదిక కానుంది. ఈ ప్రయోగానికి ముందు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సైన్స్ , అంతరిక్షంపై విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహిస్తారు. ఈ సదస్సు ముగిసిన వెంటనే 'రుద్రమ' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి , భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనల వైపు వారిని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేవలం రాకెట్ ప్రయోగంతోనే ఆగకుండా, ఖగోళ ప్రియుల కోసం మరిన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 15వ తేదీ నుండి 27వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు భద్రకాళి ట్యాంక్ బండ్‌పై ప్రత్యేకంగా టెలిస్కోపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోనక్షత్రాలను, గ్రహాలను వీక్షించే (స్టార్ గేజింగ్) అరుదైన అవకాశం నగరవాసులకు కలగనుంది. ఈ కార్యక్రమాలన్నింటిలో పాల్గొనేందుకు పాఠశాల , కళాశాల విద్యార్థులకు, ఆసక్తి ఉన్నవారికి ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. మొత్తానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో జరుగుతున్న ఈ వేడుకలు నగరంలో సైన్స్ పై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

# బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించండి



**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య, ఫిబ్రవరి 7:** మున్సిపల్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి శ్రీధర్ బాబునీ కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు బిజెపి రాష్ట్ర నాయకులు గంజి భావన ఋషి. శనివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలం గుర్తుకు ఓటేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లను కోరారు. 11వ వార్డ్ అభ్యర్థిగా శ్రీధర్ బాబును గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన చేసింది ఏమీ లేదని ఓటర్లకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబో యేది బిజెపి ప్రభుత్వమేనని, దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో రాష్ట్రం కూడా అదే విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య, ఫిబ్రవరి 07 :** మున్సిపల్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు బీజేపీ 18 వ వార్డు అభ్యర్థి బుడ్డా సురేష్. ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 18 వ వార్డులో ఆయన ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ కమలం గుర్తుకు ఓటేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లను కోరారు. 18 వ వార్డ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన చేసింది ఏమీ లేదని ఓటర్లకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో రాష్ట్రం కూడా అదే విధంగా అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు తెలియజేశారు. గెలిచిన వెంటనే వార్డులో బోర్లు వేయిస్తానని ఓటర్లకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి సమస్యలను పరిష్కరిస్తుంది

**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య, ఫిబ్రవరి 08 :** రెండవ వార్డును సుర్వి మంజుల అభివృద్ధి చేసి చూపిస్తుందని మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ అన్నారు. రెండో వార్డులోని కొత్తపేటలో ఉన్న ఓటర్లకు ప్రచారంలో భాగంగా తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ లోని రెండవ వార్డులో గడప గడపకు కాంగ్రెస్ అభ్యర్థి సుర్వి మంజుల నరసింహ గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు ద్వారా పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని మా ఆశయానికి అనుగుణంగానే రేషన్ దుకాణాల్లో ఈ రోజు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.రెండవ వార్డులో వీధి దీపాల ఏర్పాటు, అవసరమైన చోట నూతన విద్యుత్ స్తంభాలు, వార్డులో అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులు, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, అర్హులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, నాగేష్ గౌడ్, ఊదర నరసింహ, దోనకొండ కృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజయ్ చౌదరికి ఘన స్వాగతం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 8 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ కమ్మ సంగం ఆధ్వర్యంలో గజ మాలతో సన్మానం చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కమ్మ సంగం అధ్యక్షులు రావి చంద్రశేఖరావు కార్యవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు మరియు చౌటుప్పల్ టీడీపీ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, నల్ల పార్వతలు యాదవ్, గోగినేని నాగేశ్వరావు, సుంకరి జంగయ్య గౌడ్ ,నల్లమల పూర్ణచ్చందరావు, మంకేన రామారావు,దాసరి మురళి,యిన్నమూరి శ్రీధర్, నల్ల బాలు యాదవ్,ఆవుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి**

ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతుండటం, కేసీఆర్ వంటి అగ్రనేతలు మున్సిపల్ ఎన్నికలపై పెద్దగా దృష్టి సారించకపోవడం వల్ల గులాబీ దళం డీలా పడినట్లు భావిస్తున్నారు.ఉత్తర తెలంగాణలోని ప్రధాన పట్టణాలు ఇప్పుడు ఎన్నికల రణక్షేత్రాలుగా మారాయి. ఈసారి ఎన్నికలు జరుగుతున్న మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 5 కార్పొరేషన్లు కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం ఈ ప్రాంతానికే చెందినవి కావడం విశేషం. వీటితో పాటు ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సుమారు 35కు పైగా మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో పట్టు సాధించడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసుకోవాలని అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పావులు కదుపుతున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించి, కీలక మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వరంగల్ బాధ్యతలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. మరోవైపు, బీజేపీ జాతీయ నాయకత్వం హిందుత్వ కార్డును బలంగా వాడుకుంటోంది. ఎంపీలు బండి సంజయ్ , ధర్మపురి అరవింద్ తమ నియోజకవర్గాల్లోని కార్పొరేషన్లను గెలవడం తమకు ప్రతిష్ఠాత్మకమని భావిస్తూ వార్డుల వారీగా పర్యటిస్తున్నారు. రెండు పార్టీలు హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో మునుపటి జోష్ కనిపించడం లేదు. మాజీ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాలకే పరిమితం కావడం, పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకత్వం లోపించడం ఆ పార్టీని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోటీ నెలకొంది. కవిత పార్టీని వీడటం బీఆర్ఎస్ కు పెద్ద దెబ్బగా మారింది. చాలా చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు మూడో స్థానానికి పరిమితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషణలు వస్తున్నాయి. ఫిబ్రవరి 11న జరగనున్న ఈ ఎన్నికలు ఉత్తర తెలంగాణలో ఎవరి బలం ఎంతో తేల్చనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్ల పట్టణ ఓటర్లు మొగ్గు చూపుతారా? లేక పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ఇచ్చినట్లుగానే బీజేపీకి పట్టం కడతారా? అన్నది వేచి చూడాలి.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను నిలదీయండి

- వాళ్లకు ఓటేస్తే లాభం లేదు
- కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు.. బీఆర్ఎస్‌కు అధికారం లేదు
- జనగామ, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్

**జనగామ, ఫిబ్రవరి 8, వార్త వేదిక సూర్య :** రాష్ట్రంలో అధికారంలో ఉండీ అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్... కేంద్రంలో అసలే ప్రాతినిధ్యం లేని బీఆర్ఎస్ కు మున్సిపల్ ఎన్నికల్లో ఓటేస్తే ఎలాంటి లాభం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. ఎన్నికల్లో ఆయా పార్టీ నేతలు ఎవరైనా ఓట్ల కోసం మీ దగ్గరికి వస్తే నిలదీయాలని ఓటర్లకు సూచించారు. మున్సిపాలిటీలో పని చేసిన వారికి నాలుగేళ్లుగా బిల్లులు ఇవ్వడం లేదన్న ఈటల... పాతవారికి ఇవ్వడానికే డబ్బులు లేకపోతే కొత్తగా అభివృద్ధి ఏం చేస్తారని ప్రశ్నించారు ? ఓటు వేయండి పని చేస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే సత్తా ఒక్క భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందన్నారు. ఆదివారం జనగామ, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో ఈటెల పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో లేదనీ... కేంద్రంలో ఒక ఎంపీ కూడా లేరన్నారు. అభివృద్ధి పనుల కోసం ఆ పార్టీ ఎమ్మెల్యే దగ్గరికి పోతే.. నాది అధికార పార్టీ కాదు నిధులు తీసుకురాలేను అని నిస్సహాయ వ్యక్తం చేస్తున్న దుస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఏం చేయలేకపోతే.. పార్టీ బరిలో నిలిపిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే ఏమన్నా ఉపయోగం ఉంటుందా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అనేక సభలు పెట్టిందన్నారు. రైతు, బీసీ, యువ పాలసీల పేర్లతో సభలు నిర్వహించిందన్నారు. ఆడబిడ్డలకు రూ. 2500 ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్.... ఇప్పటి వరకు ఏ ఒక్క ఆడబిడ్డకైనా ఇచ్చిందా.? అని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, చదువుకునే పిల్లలకు స్కూటీ ఇవ్వడంతో పాటు పెన్షన్లు పెంచుతామనీ పథకాలకు అవసరమైన నిధులకు ఎలాంటి కొదవలేదన్నారు. ఒక ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. స్మార్ట్ సిటీ,



అమృత్ నగరాల పేరిట రూ. వేల కోట్లు విడుదల చేసి రోడ్లు, మోరీలు నిర్మిస్తున్నారన్నారు. తాగునీటికి డబ్బులు ఇస్తున్న మహానాయకుడు మోడీ అన్నారు. అంగన్వాడీ సెంటర్లు, ఆశా వర్కర్ల జీతాలను కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు.. రూ. 40 కోట్లతో జనగామ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేశారన్న ఈటల.. రైల్వే బ్రిడ్జిలకు వంద శాతం నిధులు ఇచ్చి నిర్మాణాలు చేస్తున్నారన్నారు. జనగామ మున్సిపాలిటీ ఏర్పడి 74 ఏండ్లయినా తాగునీటి సరఫరా జరగక ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ క్యాన్లు కొనుక్కునే దుస్థితి నెలకొందన్నారు.




# సిఆర్పీల సమస్యలపై సమరశంఖం

## 22న రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం

### జిల్లా అధ్యక్షుడిగా కె. మల్లేష్, కోశాధికారిగా పోలే రమేష్ ఎన్నిక

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 08 ( వార్త వేదిక సూర్య ) :** రాష్ట్రంలోని సిఆర్పీల ఉద్యోగ భద్రత, పే-స్కేల్ వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని జిల్లా సిఆర్పి యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం రాజేంద్రనగర్ మండలంలోని హైదర్గూడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జిల్లా సిఆర్పి యూనియన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి నాయక్, ఉపాధ్యక్షులు సేవ్య నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం: ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సిఆర్పీలకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత (ఇన్సూరెన్స్) కల్పించడంతో పాటు పే-స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ టర్మినేషన్లను రద్దు చేసి, రెగ్యులరైజేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేసే వరకు జిల్లా మరియు రాష్ట్ర కార్యవర్గాలు ఐక్యంగా పనిచేస్తాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న నిర్వహించనున్న 'రాష్ట్ర సిఆర్పీల ఆత్మీయ సమ్మేళనం' కు జిల్లా నుంచి సిఆర్పీలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఎన్నిక: సమావేశం అనంతరం జిల్లా సిఆర్పి యూనియన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కె. మల్లేష్, జిల్లా కోశాధికారిగా పోలే రమేష్ ఎన్నికయ్యారు. వీరిని తోటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సమా వేశంలో నాయకులు లక్ష్మణ్ గౌడ్, మల్లేష్, శ్రీరాములు, యాదగిరి, శివరాజ్, సుదర్శన్, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హోరెత్తిన బీజేపీ రోడ్ షో

**మొయినాబాద్, ఫిబ్రవరి 8,వార్త వేదిక సూర్య :** మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి పార్టీ లక్ష్యాలు, కార్యక్రమాలపై వివరించారు.ఈ రోడ్ షోలో సీనియర్ బీజేపీ నాయకులు ఆడికం మహేందర్, వినయ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటరమణ, గూడూరి అంజి తదితర నాయకులు పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. రోడ్ షోకు స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు.రోడ్ షో అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ కే. లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, ఓబీసీ వర్గాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై స్పందించారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తోందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ బలపడుతోందని, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని నాయకులు పేర్కొన్నారు.




# రాజకీయ పోరుకు పద్మశాలీలు 'సై'

- మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల నుంచి పోటీకి సిద్ధం
- టికెట్లు ఇవ్వకుంటే స్వతంత్రులుగానైనా బరిలోకి..
- పద్మశాలి సంఘాల రాజకీయ చైతన్య సదస్సులో ఏకగ్రీవ తీర్మానం





**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 8 ( వార్త వేదిక సూర్య )** :సామాజిక ఐక్యతతోనే రాజకీయ ఎదుగుదల సాధ్యమని, రానున్న గ్రేటర్ ఎన్నికల్లో పద్మశాలీలు తమ సత్తా చాటాలని ఆ సామాజిక వర్గ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీగూడ వంబే కాలనీలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మైలార్ దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల రాజకీయ చైతన్య ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘాల నేతలు ముక్తకంఠంతో తమ రాజకీయ ఆకాంక్షను చాటారు. అవకాశం ఇవ్వాల్సిందే..రెండు దశాబ్దాలుగా పద్మశాలీలు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారని, తిరిగి ఆ వైభవాన్ని సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని నేతలు అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు ఇతర సామాజిక వర్గాల అభ్యర్థులను గెలిపిస్తూ వచ్చిన తాము, ఇప్పుడు స్వయంగా పోటీ చేసి చట్ట సభలకు వెళ్తామని స్పష్టం చేశారు. పునర్విభజనలో భాగంగా ఏర్పడనున్న మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల నుంచి పద్మశాలి అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలని అధికార, ప్రతిపక్ష పార్టీలను డిమాండ్ చేశారు. పార్టీలు స్పందించకుంటే కార్యాచరణ ఇదే.. ఏ పార్టీ అయినా పద్మశాలి నాయకత్వాన్ని గుర్తించి టికెట్ ఇస్తే, తమ సామాజిక వర్గ ఓటర్లందరూ ఏకమై ఆ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి ఆ పార్టీకి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఒకవేళ పార్టీలు తమను విస్మరిస్తే, ఉమ్మడి నిర్ణయంతో స్వతంత్ర అభ్యర్థులను రంగంలోకి దించుతామని హెచ్చరించారు. ఓటర్లుగా గెలుపోటములను శాసించే తామే నేరుగా పోటీలోకి దిగకపోతే భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పద్మశాలి జేఏసీ నాయ కులు మునగపాటి వెంకటేశ్వర్లు, జై ప్రకాష్, మసు న వెంకటేష్, కాశీగారి యాదగిరి, పులిజాల వివేకానంద, ఏర్వ సత్యనారాయణ, , ఉష్కమూరి విజయ్ కుమార్, సూర్యనారాయణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల ప్రతినిధులు సిరిసాల నారాయణ, బిర్రు రాధా కృష్ణ, బొల్ల వెంకటేష్, కోట శ్యామ్ కుమార్, యంజాల మహేష్ రాజ్, గంజి లాలీశ్వర్, దొంతరాజు, గంజి రాజు, శిరందాసు నరేందర్, సంకూరి శ్రీకాంత్, నారాయణ, శిరందాసు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో బీజేపీ ఎన్నికల శంఖారావం

## 9 వార్డుల్లో ముమ్మరంగా పర్యటించిన ఎంపీ డాక్టర్ లక్ష్మణ్

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 08 ( వార్త వేదిక సూర్య ):** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు రంగంలోకి దిగారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 10, 19, 20, 21, 22, 23 వార్డుల్లో రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నేతృత్వంలో భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందని, మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు.ఈ ప్రచా ర కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చేడం వెంకట రమణ గుప్తా, ఆడికె మహేందర్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఇబ్రహీం బాగ్ చెరువు కలుషితం

## దోమల నివారణకు సిటిజన్స్ కౌన్సిల్ ధర్నా

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 8 ( వార్త వేదిక సూర్య )** :నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని ఇబ్రహీం బాగ్ చెరువు తీవ్రంగా కలుషితమై దోమలకు నిలయంగా మారడంతో, స్థానిక ప్రజలతో కలిసి ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నాకు స్పందించిన మునిసిపల్ అధికారులు, వెస్సెల్లా మేడోస్ నివాసితుల సహకారంతో తక్షణమే దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. అయితే ఇటీవల చెరువు నీరు మళ్లీ కలుషితమై, గుర్రపు డెక్కా నియంత్రణ లేకపోవడంతో దోమల పెరుగుదల మళ్లీ ప్రారంభమైందని సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు.చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో, అధికారులు వెంటనే సమగ్ర దోమల నివారణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు వెస్సెల్లా మేడోస్ నివాసితులు పూర్తిస్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సిటిజన్స్ కౌన్సిల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మొహమ్మద్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షురాలు సుమ నళిని, సభ్యులు అజయ్ రెడ్డి, రాంచందర్ రావు, దిలీప్ కక్కడ్, బొడ్డు శ్రీధర్ తదితరులు పరిశీలించి అధికారులకు వివరించారు



# లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్లు

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె : రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపు

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 8 ( వార్త వేదిక సూర్య )** :రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ సర్కిల్ హసన్‌నగర్ పరిధిలో ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.నేటి భారతదేశంలో "ఉత్పత్తి చేయండి – లాభాలు చేసుకోండి" అనే నినాదంతో పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రభుత్వాలు పని చేస్తున్నాయని విమర్శించారు. పీవీ నరసింహారావు కాలం నుంచి మోడీ ప్రభుత్వ వరకు ఎగుమతుల పేరిట కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్నారని అన్నారు.సేవారంగంలో ఎగుమతులు తగ్గిపోవడం వల్లే ఐటీ రంగంలో ఉద్యోగాల కోతలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంక్షోభానికి కార్మికులు బాధ్యులు కాదని స్పష్టం చేశారు. తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే కార్మికులపై దాడి చేయడమే పెట్టుబడిదారుల మార్గమైందని, అందుకే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని ఆరోపించారు.లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులపై తీవ్ర దాడి అని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే కాకుండా, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మళ్లీ దొడ్డిదారిలో అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విత్తన చట్టం కూడా అదే కుట్రలో భాగమని అన్నారు.మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమై దాదాపు 150 ఏళ్ల చరిత్ర ఉందని, ఎలాంటి చట్టాలు లేకముందే కార్మికులు పోరాటాల ద్వారా తమ హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు.1948లో ఫ్యాక్టరీ చట్టం ద్వారా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి రావడం కూడా కార్మికుల పోరాటాల ఫలితమేనని, స్వతంత్ర భారతదేశంలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ కార్మిక వర్గం చేసిన నిరంతర ఉద్యమాల ఫలితాలేనని స్పష్టం చేశారు. అవి ప్రభుత్వాల దయ వల్ల వచ్చిన బిక్ష కాదని మండిపడ్డారు.కొద్దిమందికి అమృతాన్ని పంచుతూ, కోట్లాది కష్టజీవులకు "డ్రిప్ ఇరిగేషన్" తరహాలో విషాన్ని అందిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా తిరగబడటమే నేటి అవసరమని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ ప్రధాన ఉద్దేశం దేశంలో కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. సులభతర వ్యాపారం పేరిట కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం రూ.26,000ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న అరంగర్ చౌరస్తాలో జరిగే భారీ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ షఫీ, వెంకటేష్, శేఖర్, వై.విజయ్ కుమార్, సిహెచ్ రవి, ఎన్.కృష్ణ, సిహెచ్ నరసింహ, టి.బుచ్చయ్య, జే.పద్మమ్మ, సత్యమ్మ, శకుంతల, సుశీల, అనిత, రాములమ్మ, రేణుక, యాదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్-2026



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 08 ( వార్త వేదిక సూర్య )** :మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇనుప ఖనిజ సంస్థ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు అత్తాపూర్‌లో పేరు ప్రఖ్యాతులు గాంచిన జర్మంటన్ హాస్పిటల్ వారి సహాయ సహకారాలతో ఆదివారం రోజున ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్–2026 ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను అల్కాపురి జయశంకర్ పార్కు మరియు మహాత్మా గాంధీ పార్కులలో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మణికొండ, కానీపర్తీ, గాయత్రి నగర్, బి.హెచ్.ఈ.ఎల్, గట్టుప్పల్, ఖమ్మం, బానుర్, హనుమకొండ, కూకట్‌పల్లి, వరంగల్, కరీంనగర్, వనస్థలిపురం, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం తదితర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి, జర్మంటన్ హాస్పిటల్ ప్రతినిధి సంతోష్ కుమార్, ఎం.బి.బి.ఎ చీఫ్ పాట్రన్, స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్, ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొంబి దించడంతో పాటు రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘ సభ్యులు శ్రీనివాస్, హరిహరనాథ్ రెడ్డి, రమేష్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యదర్శి తెలిపారు.

# పురపాలక ఎన్నికలలో మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించాలి



## కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జాన్ వేస్లీ

**చౌటుప్పల్ , ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** చౌటుప్పల్ పురపాలక ఎన్నికలలో భారాస, సిపిఐఎం మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో 9వ వార్డు అభ్యర్థి దండ అరుణ్,10వ వార్డు గోశిక సుమతి, 16వ వార్డు బత్తుల జయమ్మ, 19వ వార్డు బత్తుల శ్రీశైలం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారంలో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జూన్ వేస్లీ లు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పురపాలక ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా చివరి నిమిషం వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.వార్డు సమస్యలు పరిష్కారం కావాలి అంటే మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.పురపాలక కేంద్రంలో డ్రైనేజీ, రోడ్డు, మంచినీటి సమస్యల చేత అనునిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పట్టణం అభివృద్ధి, వార్డుల అభివృద్ధి మిత్రపక్షాల బలపరిచిన అభ్యర్థులతోనే సాధ్యం అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని అన్నారు. అలోచన చేసి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి సీపీఎం నాయకులు బూరుగు కృష్ణరెడ్డి, ఎండి పాష, గోశిక కరుణకర్, గంగాదేవి సైదులు,జెల్లల పెంటయ్య, వనం ఉపేందర్,గుణమోని ఐలయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వేయాలి

## మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి

**చౌటుప్పల్ , ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** ఓటర్లలో చైతన్యం నింపేందుకు చేపట్టిన ఎస్ వి ఈ ఈ పి (స్వీప్) కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు.

**'మానవ హారం' - ఓటరు ప్రతిజ్ఞ..**

మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ తంగడిపల్లి రోడ్డు చౌరస్తా మీదుగా నాగులకుంట జంక్షన్కు చేరుకుంది. అక్కడ విద్యార్థులు, మహిళా సంఘాలు మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి భారీ మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జి వెంకటరామి రెడ్డి అందరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కుల, మత, జాతి విభేదాలకు అతీతంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా సాగి తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, ఎలక్ట్రీషియన్లు, వాటర్మెన్ లు పాల్గొన్నారు. అలాగే మహిళా సంఘం రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘం సభ్యులు మరియు ట్రినిటీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నినాదాలతో పట్టణ వీధుల్లో సందడి చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.



# సిపిఎం అభ్యర్థి కొలుపుల వివేకానందను గెలిపించండి

## రాష్ట్ర పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి





**భువనగిరి, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న అభ్యర్థినీ ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ, బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరి పట్టణంలో ఆరవ వార్డు హనుమాన్ వాడ, జగ్గయ్య నగర్ లో సిపిఐ ఎం అభ్యర్థి కొలుపుల వివేకానంద గారిని గెలిపించాలని కోరుతూ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కొలుపుల వివేకానంద గెలుపు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రసంగించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రమజీవుల కోసం పోరాడే వ్యక్తి వివేకనంద అందరికి సుపరిచితుడు అన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటినుండి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి కార్మికుల, కర్షకుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నం దుకు యత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ 2023లో 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై అనేక భారాలు మోపుతూ దేశాన్ని రాష్ట్రాన్ని కార్పొరేట్ చేతులకు కట్టబెట్టుతుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నది కష్టజీవులు అందరు ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మీ వార్డులోని సమస్యలు పరిష్కరించాలంటే పేద ప్రజల గురించి తెలిసిన కమ్యూనిస్టు నాయకుడు, పట్టణంలోని సమస్యల వార్డులోని సమస్యల గురించి అధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తాడన్నారు. కొలుపుల వివేకానంద ను గెలిపించే విధంగా ఆరోవ వార్డ్ ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. చదువుకొని అనేక సమస్యలపై అవగాహన ఉన్న వివేకానందును గెలిపించి మీ సమస్యల పరిష్కారం కోసం గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా కార్యదర్శి లౌడియా రాజ్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,రాష్ట్ర రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ తుమ్మల పాండు, బిఆర్ఎస్ పట్టణ నాయకులు ముల్కలపల్లి సత్యనారాయణ, గంటేపాక బిక్షపతి, నీలశ్రీనివాస్, సిపిఎం పట్టణ నాయకులు గద్దె నరసింహ, సంగు నరేందర్, గంధమల్ల మాతయ్య, వనం రాజు, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, బర్ల వెంకటేష్, వోల్దాస్ అంజయ్య, చింతల శివ, సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, సిపిఎం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, కొండమడుగు నాగమణి, గునుగుంట్ల శీను, ఎదునూరు మల్లేష్, ఆరే విజయ్, అజయ్ సింగ్, పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు



**వలిగొండ, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పరీక్షల పట్ల భయం వీడెందుకు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు బయటికి తీసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు భవిష్యత్తులో విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని ఈ పోటీ సమాజంలో ముందుండాలన్నారు మరియు వలిగొండ మండలంలో విజయవంతంగా సాగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలు రెండు వందల మందికి పైగా పాల్గొని విజయవంతంగా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్,ఎండి ఫర్దిన్, బోనగిరి సాయి, సల్మాన్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

## అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాటికి అనంత రెడ్డి



**వలిగొండ, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలోనీ బీసీ కాలనీలో ఈరోజు బొడ్డు నరేష్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయంనీ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి వారి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,బండారి చిన్న నర్సింహ రెడ్డి,దామెర అంజయ్య,సురకంటి నాగార్జున రెడ్డి,చందర్,నల్ల నవీన్,లక్ష్మణ్,రవి, మచ్చగిరి,మణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కోక బిఆర్ ఫౌండేషన్ చేయూత



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన గిరగాని సత్తయ్య శుక్రవారం రాత్రి ఆకాల మృతిచెందారు. ఆయన ఆకాల మృతి పట్ల కోక బి. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం సంతాపం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన మృతయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ,గ్రామస్తులు చింతల కృష్ణారెడ్డి, చేతరాశి చంద్రయ్య , వంగాల అంజయ్య, మాంద్ర చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


# జనగామ మున్సిపల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

## ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి



**జనగామ, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** జనగామ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం పలు వార్డుల్లో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు లకావత్ ధన్వంతీ, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ:సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. జనగామ మున్సిపల్లో 20–25 మంది కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు తమ ఓటమి ఖరారైందని గ్రహించి ఉనికికోసం పోరాడుతున్నాయని విమర్శించారు. సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నప్పటికీ ఎన్నికల కోసం ఆ రెండు పార్టీలు రహస్య ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు.

బీఆర్ఎస్–బీజేపీలతో అభివృద్ధి సాధ్యం కాదని, గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల కలలను సాకారం చేస్తున్నామన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** వలిగొండ పట్టణ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో అనిల్ కుమార్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మండల,పట్టణ అధ్యక్షులు, పాశం సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, కుంభం విద్యాసాగర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, లింగయ్య, కొండూరు భాస్కర్, ఐటిపాముల రవీందర్ చెరుకు శివయ్య, తుమ్మల యుగంధర్ రెడ్డి,బద్ధం సంజీవరెడ్డి, కాసుల వెంకన్న, చిలుగూరి సత్తిరెడ్డి,అనిల్ యువసేన అధ్యక్షుడు కొండూరు సాయి, రాపోలు శ్రీనివాస్, మైసొల్ల యాదగిరి,పోలేపాక బిక్షపతి, బందారపు నవీన్ కుమార్ గౌడ్ దాత,దండ మల్లికార్జున్, ఐటిపాముల పుష్ప,సుంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భాజపాకు మద్దతుగా

# జనసేన ఇంటింటి ప్రచారం

**చౌటుప్పల్ , ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** చౌటప్పల్ మున్సిపల్ 18 వ వార్డు భాజపా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుడ్డా సురేశ్ కు మద్దతు గా బ్యాలెట్ నెంబర్ – 2, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మమ్మల్ని ఆశీర్వదించమని ఓటర్లను అభ్యర్థిస్తున్న జనసేన పార్టీ నాయకులు.. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులుఆముదాల పరమేశ్, పల్చం శ్రీకాంత్, కల్లెట్ల రాజు,పీక ప్రవీణ్, పెద్దగొని లింగస్వామి, చిన్నం ప్రశాంత్, సరికొండ సంజయ్, పాశం శ్రీకాంత్ ,వర్కాల నిఖిల్, చిమకండ్ల మధు,సుల్తాన్ రాజు, శివరామ్, గణేశ్, సాయి ప్రకాశ్, ఉదయ్, సన్నీ పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## పాక చిరంజీవి

**చౌటుప్పల్ , ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిరంజీవి ఓటర్లను కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 12వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార ర్యాలీలో వార్డ్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో వార్డ్ మొత్తం పార్టీ సీనియర్ నాయకులతో మహిళలతో ర్యాలీ తీసి ఓటు అభ్యర్థించడం జరిగింది కార్యక్రమంలో సీతా రామచంద్రస్వామి దేవాలయం గుడి కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కంచర కుంట్ల వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బుంగపట్ల భారతమ్మ ,మాజీ కౌన్సిలర్ సుల్తాన్ రాజు, వార్డ్ ఇన్చార్జిలు మాధవన్ శేఖర్ గౌడ్, బక్క శ్రీనాథ్, తీగుళ్ల బాలరాజు , పార్టీ సీనియర్ నాయకులు తమ్మ కొండ రాజు, మాస సుధాకర్ , మానుపాటి వెంకటేశ్వర్ , బొమ్మ కంట శివ, సుల్తాన్ శేఖర్, జాజుల శివ, అల్లి కృష్ణ , సాయి, కంచరకుంట్ల శశిధర్ రెడ్డి, తేలుకుంట్ల నవీన్, మహిళా నాయకురాలు బొబ్బిలా సంధ్య, రెడ్డి లక్ష్మి , చిందం జ్యోతి ,జిట్టం ,కవిత, కౌసల్య బుడ్డా దివ్య తదితరులు నాయకులు, కార్యకర్తలు

# పాలకుడిగా కాదు.. ప్రజా సేవకై..

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 7 (వార్త వేదిక సూర్య) :** పాలకుడిగా కాదు ప్రజాసేవకే వస్తున్న తడక వెంకటేశ్వర్లు ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి తడక లతా కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చెయ్యి గుర్తు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆదరించాలని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి భూదాన్ పోచం పల్లి మున్సిపాలిటీని మరింతగా తీర్చి దిద్దుతారని అన్నారు . కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రమ రథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీత సత్యనారాయణ, భోగ స్వామి , సీత పాండు, గుర్రం కృష్ణ, బాలరాజు,మెరుగు శశికళ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య

హైదరాబాద్
శనివారం, ఫిబ్రవరి 07, 2026




# సంస్కారహీనుడు గాదరి కిషోర్ కుమార్

## మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అబ్జర్వర్

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసుయ సీతక్క పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల అబ్జర్వార్ బొజ్జ సంధ్యారెడ్డి తెలిపారు. ఆదివారం నాడు స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదేళ్లుగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని పరిపాలించిన కిషోర్ కుమార్ ఇసుక దందా, కమీషన్లు , దొంగ నోట్ల వ్యాపారాలు చేయడంతో ప్రజలు గత 2023 ఎన్నికల్లో చిత్తుగా ఓడించిన బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి తట్టుకోలేక కిషోర్ రాజకీయ సమాధి తప్పదని భయంతో పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు చదువుకున్న వ్యక్తిగా కిషోర్ భావించామని నేడు సంస్కరహీనులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క పై అవాకులు చవాకులు పేలుతున్నారని , ఇక తమ వైఖరి మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్పవల్సి వస్తుందని సంధ్యారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, దత్తప్ప గూడెం సర్పంచ్ గుండు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వచ్చా

### 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బీసు శ్రీకాంత్‌గౌడ్



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి లక్ష్యంగా 9వ వార్డులో కౌన్సిలర్ బరిలో దిగానని.. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బీసు శ్రీకాంత్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే.. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామెల్ సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, త్రాగునీటికీ శాశ్వత పరిష్కారం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.
యువకుడిగా తొలిసారిగా రాజకీయ పదవికై తాను పోరులో నిలిచానని.. ఈ ఒక్కసారి జామచెట్లబావి, కొండాపురం, మంగలి గడ్డ, గడి బజార్ ప్రజలు అవకాశం ఇచ్చి.. చెయ్యి గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయడంతో పాటు.. అన్ని రంగాల్లో వార్డును అభివృద్ధిపరిచి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నారు.

## మరోసారి బరిలో..

### కౌన్సిలర్ పోరులో పోటీలో గత ఎన్నికల్లోని అభ్యర్థులు





**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య)** :మోత్కూరు మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన పలువురు.. ప్రస్తుతం కౌన్సిలర్ పదవి కోసం పోటీలో ఉన్నారు. ఈ సారి తమకు సెంటిమెంట్ పని చేస్తుందని, సానుభూతి పవనాలు వీస్తాయన్న ఆశతో బరిలోకి దిగి ప్రచార పర్వంలో తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. 2వ వార్డులో కురిమిళ్ల ప్రమీల, రాములు గతంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్నారు. 5 వ వార్డులో గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన మలిపెద్ది రజిత రాంరెడ్డి ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా, అదే వార్డులో గతంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మొగుల్లపల్లి అనురాధ ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా, 9 వ వార్డులో గతంలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మన్నె భీమయ్య ప్రస్తుతం బీఆర్ఎస్ తరపున, అదే వార్డులో గతంలో బీజేపీ తరపున పోటీ చేసిన మరాఠీ విజయలక్ష్మి ప్రస్తుతం అదే బీజేపీ పార్టీ నుండి పోటీలో ఉన్నారు. 11 వ వార్డులో గతంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన పసల విజయ మరియన్నలు ప్రస్తుతం అదే బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్నారు. 12 వ వార్డులో గతంలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మెంట నగేష్ పోటీ చేయగా నేడు ఆయన సతీమణి రమణ ప్రస్తుతం అదే కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకొనున్నారు. ఈ దఫా తమకు సానుభూతి పవనాలు వీచి, కౌన్సిలర్ గా గెలుపొందుతామన్న ధీమాలో పలువురు అభ్యర్థులు ఆశతో ఉన్నారు. మొత్తం 7 గురు అభ్యర్థులు గతంలో ఓటమి పాలై.. ప్రస్తుతం పోరులో నిలిచి తమ సత్తా చూపించనున్నారు.

## కౌన్సిలర్‌గా గెలిపించండి.. రుణపడి ఉంటా

### 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కురిమిళ్ల ప్రమీల



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీలో 2వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమకు ఒకసారి అవకాశమిచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజలకు రుణపడి ఉంటామని సేవే లక్ష్యంగా పని చేస్తామని అభ్యర్థి కురిమిళ్లప్రమీల, రాములు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. తాము గతంలో వార్డు సభ్యులు, ఎంపీటీసీగా పని చేసిన అనుభవం ఉందని ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న తాము నీతి నిజాయితీతో పాలన అందిస్తామని కౌన్సిలర్ పదవిని ఒక బాధ్యతగా నెరవేరుస్తామని తమకు ఒకసారి అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.2వ వార్డ్ లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ , చెత్తకుండీల ఏర్పాటు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు, త్రాగునీటి శాశ్వత పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో వార్డులో అధిక మొత్తంలో నిధులు తెప్పించి.. 2వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని ప్రమీల, రాములు హామీ ఇస్తున్నారు.

## ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించండి

### 21వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి సిద్ధెంతి స్వప్న నరసింహాగౌడ్ ప్రచారం



**మొయినాబాద్ మున్సిపాలిటీ, 08 (వార్త వేదిక సూర్య) :** మొయినాబాద్ మున్సిపాలిటీలో 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సిద్ధెంతి స్వప్న నరసింహ గౌడ్ తన సతీమణి తో కలిసి చిలుకూరు 21 వార్డులోని ఓటు అభ్యర్థిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. తాను నిత్యం వార్డులో అందుబాటులో ఉంటానని.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని,21వ వార్డులో సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇస్తున్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాలలోనే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రస్తుతం రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు జరగడంలేదన్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు.

## వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వరికుప్పల శివ



**మహేశ్వరం, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా వరికుప్పల శివ నియమితులయ్యారు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు వరికుప్పల శివ, మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ బాధ్యతనిచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల రమేష్,కి ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేరంగుల కృష్ణ,కి ధన్యవాదాలు తెలుపుతూ వడ్డెర హక్కుల కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో దేరంగుల వంశీ పల్లపు వివేక్ వరికుప్పల అనిల్ దేరంగుల వరుణ్ దాసర్ల మని పల్లపు చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

### ఇంటింటికి ముమ్మరంగా ప్రచారం



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సన్న అనిత నరసింహను గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కోఆర్డినేటర్ నంద్యాల దయాకర్ రెడ్డి, తుంగ బాలుతో కలిసి ఇంటింటికి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలన లో అభివృద్ధి కుం టుపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించారని విమర్శించారు. మున్సిపల్ అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పేదల సంక్షేమ కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్, బి ఆర్ ఎస్ నాయకులు కొండమడుగు రోషన్, రాజిరెడ్డి, రాజ మల్లేష్, కలుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన అవసరం

### పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్



**మోటకొండూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలనీ పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, సిలువేరు జైపాల్, భానోతు భాస్కర్ నాయక్ లు అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగ గత నవంబర్ ఇరవై ఆరవ తేదీన నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది.మాత రమాభాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ తీగుళ్ళ జ్యోతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ దేశ పౌరులందరూ రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనీ, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల యొక్క విశిష్టతను తెలుసుకోవాలని రాజ్యాంగంలోని ప్రతీ ఆర్టికల్ దేశాన్ని అన్ని రంగాలలో అత్యున్నత స్థానంలో నిలిపేందుకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువలను బలోపేతం చేస్తుందని అన్నారు. రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యానికి ప్రాణం అయితే ఆదేశిక సూత్రాలు సామాజిక న్యాయయానికి మార్గమని, ప్రాథమిక హక్కులు వ్యక్తిని కాపాడితే, ఆదేశిక సూత్రాలు సమాజాన్ని మారుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా నిర్వాహకులు పన్నెండు పంది విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.మాత రమాభాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు సమర్పించిన అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనిలు జి స్వాతి, ఎం. స్వాతి. రిజ్వానా , వెన్నెల, మౌనిక, మమత, ఉషా, జ్యోతి, మాధవి విద్యార్థినులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి

### 1వ వార్డు అభ్యర్థి వెంకన్న గుప్తా



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ 1వ,వార్డు అభ్యర్థి పల్లెర్ల వెంకన్న గుప్తా సమస్యలను అవసరాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన హామీలను ప్రకటించారు. ఆదివారం నాడు సోషల్ మీడియా వేదికగా తన హామీలతో ముందుకొచ్చారు .వెంకన్న సోషల్ మీడియా ద్వారా ప్రకటించిన వివరాల ప్రకారం, ప్రజలు నమ్మితే అందుబాటు పాలన, స్పష్టమైన సేవ, వేగవంతమైన అభివృద్ధి తన బాధ్యతని తెలిపారు. వార్డులోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లు పూర్తి స్థాయిలో నిర్మించడం, డ్రైనేజీ సమస్యల్ని పునర్నిర్మాణం ద్వారా శాశ్వతంగా పరిష్కరించడం, వీధి దీపాలు సరిచేసి కొత్త వాటిని ఏర్పాటు చేయడం తమ ప్రాధాన్యతల్లో ఉండనున్నాయని తెలిపారు. తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు.. పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా కోతుల, కుక్కల బేడను తగ్గించే చర్యలు, రోజువారి చెత్త సేకరణ, దోమల నియంత్రణ ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తమ వార్డులో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని భరోసా కల్పించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు, బాలికల విద్యను ప్రోత్సహించడం, మహిళా స్వయం ఉపాధి సంఘాలకు అవసరమైన సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నానని వెంకన్న తెలిపారు. వృద్ధులు, వికలాంగుల సమస్యలకు వెంటనే స్పందించి, ప్రభుత్వ పథకాలను వారికి సులభంగా చేరవేస్తానని అన్నారు.పేదలు, బడుగు వర్గాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం, రేషన్ కార్డు, ఆధార్, ఓటరు ఐడి సమస్యల పరిష్కారం, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని వెంకన్న పేర్కొన్నారు.

## చికెన్ కొడుతూ.. ఓటు అభ్యర్థిస్తూ..

### 1వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చోల్లేటి నరేష్ ప్రచారం

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీలో 1వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చోల్లేటి నరేష్ తన సతీమణి తో కలిసి మెయిన్ రోడ్డులో తబస్సుమ్ చికెన్ షాప్ లో చికెన్ కొడుతూ.. షాప్ నిర్వాహకుడు జలీల్ ని ఓటు అభ్యర్థిస్తూ అదివారంనాడు వినూత్న ప్రచారం నిర్వహించారు. తాను నిత్యం వార్డులో అందుబాటులో ఉంటానని.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని,1వ వార్డులో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇస్తున్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాలలోనే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రస్తుతం రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు జరగడంలేదన్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య,నాయకులు అన్నందాసు మత్స్యగిరి, కుటుంబ సభ్యులు చోల్లేటి బాబుచారి,సోమేశ్ తదితరులున్నారు.





## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి

### సర్పంచ్ మంజుల నాయక్

**మహేశ్వరం, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం మండలం దిల్వర్ గూడా గ్రామపంచాయతీ గాంధీనగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సభావత్ మంజుల చత్రు నాయక్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దిల్వార్ గూడా గ్రామపంచాయతీలో ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా చేస్తాను అని తెలిపారు, గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా లక్ష్యం అని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, సర్పంచ్ సర్పంచ్ మంజుల నాయక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్స్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి మరియమ్మ మద్దతుగా ప్రచారం

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు ల్మున్సిపాలిటిలో రెండో వార్డు బి.ఆర్.ఎస్. అభ్యర్థి మర్రి మరియమ్మ మద్దతుగా బి. ఆర్.ఎస్. శ్రేణులు మద్దతుగా ఆదివారం నాడు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య నాయకులు, మర్రి అనిల్ కుమార్, గుటిదేవా, కట్ట ఇంద్ర జ్యోతి పోన్నెబోయిన మత్స్యగిరి, మర్రి ఆనందం, మంజుల , రజిత అమృత, అనుష మహేశ్వరి, రమ శాంత ,మల్లమ్మ, నీలమ్మ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ బరిలో కమ్యూనిస్టులు

### కాంగ్రెస్ తో సీపీఐ.. బీఆర్ఎస్‌తో సీపీఎం పొత్తులు





**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీలో కౌన్సిలర్ స్థానాలల్లో కమ్యూనిస్టులు బరిలోకి దిగారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీపీఐతో, బీఆర్ఎస్, సీపీఎంతో జతకట్టాయి. మున్సిపల్ పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ 5 వ వార్డులో సీపీఐ పార్టీకి చెందిన మొగుళ్ళ స్వాతి శేఖర్ రెడ్డికి, 8 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ సీపీఎంకి చెందిన కూరపాటి జయమ్మ రాములుకి కేటాయించారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో 5, 8 వార్డులలో కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీల మద్దతుతో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

## పనకబండలో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు



**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మండలంలోని పనకబండ గ్రామంలో వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణం లోని గర్భగుడిలో ఫ్లడ్ లైట్స్, ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారియర్స్ యూత్ అధ్యక్ష,కార్యదర్శులు వల్లమాల మహేందర్, బత్తిని మహేష్, ఉపాధ్యక్షులు బత్తిని నవీన్, సంయుక్త బత్తిని రాము, కోశాధికారి పైళ్ల చంద్రశేఖర్, యూత్ సభ్యులు బత్తిని హరికృష్ణ ఆరూరి మత్స్యగిరి, పైళ్ల రాంబాబు, జినుకల శివ, కారుపోతుల రాజు,నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు .


## నేటితో ఎన్నికల ప్రచారానికి తెర

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27 ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, ఈ నెల 11 న,ఎన్నిక నిర్వహించనుంది, ఈనెల 3 నుంచి ప్రారంభమైన ఎన్నిక ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం, మైకులు, బంద్ కానుంది. ఈ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9 సాయంత్రం 5గంటల నుంచి 11 సాయంత్రం వరకు వైన్స్ షాప్ లు బంద్ చేపట్టనున్నారు. గత రోజులుగా కౌన్సిలర్ అభ్యర్థులు విస్తృత ప్రచారం చేసిన నాయకులు ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదో చూడాలంటే ఈ నెల 13 దాకా వేచి చూడాల్సిందే.



## మోత్కూరు మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్, ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, రాజకీయ నాయకులు వనం శాంతి కుమార్ బొల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, ఫిబ్రవరి 07 (వార్త వేదిక సూర్య) :** బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో 5,10 వ,వార్డు అభ్యర్థుల మద్దతుగా ఎన్నిక ప్రచారానికి మద్దతుగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన రెండేళ్లలో పరిపాలనలో ఏలాంటి అభివృది జరగలేదన్నారు. 2023 ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారం వచ్చిన మహిళలకు ఉచిత బస్సు తప్పా. ఏ ఒక్క పథకం అమలుకు నోచుకోలేదన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ గత బారాస ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని.. నాడు మంజూరైన నిధులతోనే నేడు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మోత్కూరు అభివృద్ధి చెందాలంటే 5,10 వార్డు బారాస అభ్యర్థులైన ,కోక రేణుక, బిక్షం, నల్ల మధు లను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమానికి మున్సిపల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి నేవూరి ధర్మేందర్ రెడ్డి, బారాస మండల నాయకులు అండెం రాజిరెడ్డి, బుషిపాక గణేష్, యశ్వంత్ చెడిపల్లి రఘుపతి అభ్యర్థులు కోక రేణుక బిక్షం, నల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేయాలి



మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య)కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మొయినాబాద్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పార్టీ పావని జగన్మోహన్ రెడ్డి కోరారు మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా17 వా వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పావని జగన్మోహన్ రెడ్డి కారు గుర్తుపై మీ వద్దకు వస్తున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదం మాకు ఎంతో అవసరం అన్నారు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ మొయినాబాద్ లో 17వ వార్డు సభ్యురాలుగా పావని జగన్మోహన్ రెడ్డి కి ఈ అవకాశం ఇవ్వాలని కోరారు అభివృద్ధి సంక్షేమ పథకం గా ప్రజలకు సేవలు అందించే అదృష్టాన్ని ప్రజలు కల్పించాలని కోరా రు ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మీ అందరికీ సేవ చేసే భాగ్యాన్ని లభిస్తుందని పేర్కొన్నారు గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలలో ఉండిపోయాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందో ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ ప్రజలకు పింఛన్లు ఇవ్వలేక పోయిందని కొత్త పింఛన్ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారని ప్రచారంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మహిళలు ఆనాటి కేసిఆర్ ఏ బాగుండే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి ఏమి చేయలేదని విమర్శించడం జరిగిందని తెలిపారు మళ్ళీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు తెలపడంతో ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు ఇంటింటి ప్రచారంలో అందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని తెలపడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు పావని జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు




# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం

### ఫిబ్రవరి12 న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చెయ్యాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



**గట్టుప్పల .ఫిబ్రవరి8.వార్త వేదిక సూర్య:**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాల పై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలంఅన్నారు.శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతూ,నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయా లని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల కార్యదర్శి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంక టేశం, ఖమ్మం రాములు, పడసబోయిన యాదగిరి, టేకుమట్ల కృష్ణ, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాయకురాలిగా కాదు మీ సేవకురాలిగా ఉంటా



**నాంపల్లి (చండూరు)ఫిబ్రవరి 08(వార్తా వేదిక సూర్య)**నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డు అభ్యర్థి గంజి దుర్గ వెంకటేశం కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టి బిజెపి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు తనను గెలిపిస్తే తొమ్మిదో వార్డులో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మురుగునీటి సమస్య పరిష్కారానికి అన్ని బజార్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తామని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను తన సమస్యలుగా భావించి నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పని చేస్తానని ఆమె అన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు.

# కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు.. మహిళ మృతి



**నల్లగొండ , ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య ) :** నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనపై రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ముకుందాపురం వద్ద సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. సంఘటన జరగడానికి గల కారణాలను, కారు ప్రమాద సంఘటనలో చనిపోయిన వారి వివరాలను, ఇతర వివరాలను స్థానికులు,అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇదే విషయం పై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శనివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం ,కంప సాగర్ కు చెందిన భార్యా భర్తలు పుల్లయ్య, పద్మ లు ప్రయాణిస్తున్న కారు ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ లో ఆదుపుతప్పి పడిపోవడం జరిగిందని, విషయం తెలిసిన వెంటనే రెవిన్యూ, పోలీస్, ఫైర్,గజ ఈతగాళ్ళు,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు ప్రమాద స్థలాన్ని చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే రాత్రి సమయమైనందున కారును వెంటనే బయటకు తీయలేక పోవడం జరిగిందని, ఆదివారం ఉదయం రెస్క్యూ బృందాలు కారును బయటికి తీశాయని, అలాగే ప్రమాదంలో మృతి చెందిన పద్మ మృతదేహం లభ్యం కాగా భర్త పుల్లయ్య మృతదేహం దొరకాల్సి ఉందని, అన్ని బృందాలు ఆదివారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని వెలికి తీస్తామని, ఈ సంఘటనలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం కూడా తమతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ శనివారం రాత్రి 7:30 ప్రాంతంలో ముకుందాపురం వద్ద ఎన్ఎస్పీ కెనాల్ లో కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాయని, కారును వెంటనే గుర్తించినప్పటికీ చీకటి కారణంగా శనివారం వెలికితీయలేకపోయామని, ఆదివారం ఉదయమే కారు ను బయటకు తీయడం జరిగిందని, అలాగే చనిపోయిన మహిళ మృతదేహాన్ని కూడా వెలికి తీశామని, అన్ని శాఖల సమన్వయం, సహకారంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని కూడా వెలికి తీస్తామని తెలిపారు. రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై . అశోక్ రెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, స్థానిక రెవెన్యూ,పోలీస్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# 48 గంటల ముందు నుంచి ఎలాంటి ప్రచారం చేయొద్దు

### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్



**నల్లగొండ , ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య )**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు ముగిసే సమయానికి నిర్దేశించిన 48 గంటల ముందునుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీలో ఉండే అభ్యర్థులకు సూచించారు. ఈ మేరకు ఆయన ఉత్తర్వులు జారీ చేస్తూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయకూడదని చెప్పారు.

ప్రత్యే కించి ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్నవారు, రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభ లు,సమావేశాలు, ఊరేగింపుల వంటివి నిర్వహించరాదని తెలిపారు. అంతేకాక వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎన్నికల ప్రచార విషయాన్నీ ప్రదర్శించరాదని, ఆయా పోలింగ్ ప్రాంతాలలోని ప్రజ లను ఆకర్షించే ఉద్దేశంతో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకూడదని, ఎన్నికల ప్రచార విషయాన్ని ప్రచారం చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఎన్ని కల నిబంధనలను ఉల్లంఘించి పై కార్యక్రమాలు చేపట్టినట్లయితే నిషేధిత ఆజ్ఞలను ఉల్లంఘించిన వ్యక్తికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని కోరారు.

# కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలి



**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 8 (వార్త వేదిక సూర్య) :** కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మొయినాబాద్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ కోరారు మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా1వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్రీ లత రామ్ చందర్ ముదిరాజ్ కారు గుర్తుపై మీ వద్దకు వస్తున్నామని ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదం మాకు ఎంతో అవసరం అన్నారు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ మొయినాబాద్ లో 1వ వార్డు సభ్యులు గా శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ కి ఈ అవకాశం ఇవ్వాలని వారు కోరారు అభివృద్ధి సంక్షేమ పథకం గా ప్రజలకు సేవలు అందించే అదృష్టాన్ని ప్రజలు కల్పించాలని కోరారు.

ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే బార్ ఈ మెజారిటీతో గెలిపిస్తే ఒకటో వార్డు అభివృద్ధికి మీ అందరికీ సేవ చేసే భాగ్యాన్ని లభిస్తుందని పేర్కొన్నారు గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలలో ఉండిపోయాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందో ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ ప్రజలకు పింఛన్లు ఇవ్వలేక పోయిందని కొత్త పింఛన్ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారని ప్రచారంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మహిళలు ఆనాటి కేసీఆర్ ఏ బాగుండే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి ఏమి చేయలేదని విమర్శించడం జరిగిందని తెలిపారు మళ్ళీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు తెలపడంతో ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు ఇంటింటి ప్రచారంలో అందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని తెలపడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్ లను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు

# ఓట్ల లెక్కింపునకు వేదిక ఖరారు.. 3 రోజులు సెలవు !

**నల్లగొండ , ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య )**మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న నిడమనూరుకు చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు ఈ నెల 11 నుండి 13 వరకు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నిడమనూరుకు చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో (రామానంద తీర్థ సంస్థ ) పనిచేస్తున్న విషయం తెలిసిందే.

ఈ పాఠశాలలో ఈనెల 13న దేవరకొండ ,చండూరు, చిట్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు కౌంటింగ్ కేంద్రంగా ఎంపిక చేయడం జరిగింది. అందువలన జిల్లా కలెక్టర్ ఈ పాఠశాలకు ఈనెల 11 నుండి 13 వరకు స్థానిక సెలవు దినాలను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల మనిషిని మీతో ఉంటా అభివృద్ధి చేస్తా..

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాలాల లావణ్య జైపాల్ రెడ్డి




**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 08 ( వార్తా వేదిక సూర్య )**మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ గ్రామంలో గల 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యాలాల లావణ్య జైపాల్ రెడ్డిని అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో ఉన్నానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సురంగల్ గ్రామంలో మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి అభిమానించి గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు మరిన్ని చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు అందరూ సహకరించి ఆదరించి అభిమానించి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు సురంగల్ మున్సిపల్ 13వ వార్డులో ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ అభివృద్ధికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని లావణ్య జయపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు జరగ నిన్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు జరుగుతాయని అన్నారు వాటికోసం తాను శాయశక్తుల ప్రజల అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి ఎంతో కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు శాయశక్తుల తోడ్పడుతానని తెలిపారు ఈ సదా అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని చేయి గుర్తుకు ఓటేసి 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యాలాల లావణ్య జైపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వదించి ఓటు వేయండి

### 1వ,వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ ముదిరాజ్



**మొయినాబాద్ మున్సిపాలిటీ : ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య)** సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి లక్ష్యంగా 1వ వార్డులో కౌన్సిలర్ బరిలో దిగానని.. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 1వ వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల11న జరిగే ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే.. ఎమ్మెల్యే కాలే యాదయ్య ,సహకారంతో , మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. రాజకీయ పదవికై తాను పోరులో నిలిచానని.. ఈ ఒక్కసారి చిలుకూరు ప్రజలు అవకాశం ఇచ్చి.. చెయ్యి గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయడంతో పాటు.. అన్ని రంగాల్లో వార్డును అభివృద్ధిపరిచి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నారు.

# 10, 11 న విద్యాసంస్థలు, కార్యాలయాలకు సెలవు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

నల్లగొండ , ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య )మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ ,చిట్యాల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు ,పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



# అమెరికా నుంచి భారీగా బైక్‌లు, కార్లు

## 800-1600 సీసీ బైక్‌లపై దిగుమతి సుంకం ఎత్తివేసిన భారత్

**ప్రీమియం కార్లపైనా పన్ను రాయితీలు**
**యాపిల్స్‌పై కోటా ఆధారిత మినహాయింపులు**
**విమాన ఓఈఎం కేంద్రంగా మారతాం: కేంద్ర మంత్రి పీయూశ్**
**భారత్-యూఎస్ వాణిజ్య ఒప్పందం**

భారత్ అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం వల్ల మన దేశంతో పాటు అగ్రరాజ్యానికీ ప్రయోజనం దక్కనుంది. ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై మనం కూడా సుంకాలను మినహాయించాం. అందులో ముఖ్యంగా చెప్పుకోవలసిందేమిటంటే.. 800 సీసీ నుంచి 1600 సీసీ సామర్థ్యం కలిగిన బైక్‌లపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఎత్తివేయడం. దీంతో హార్లే డేవిడ్‌సన్ వంటి బైక్ తయారీ కంపెనీలకు ప్రయోజనం దక్కనుంది. అమెరికా యాపిళ్లకు కోటా ఆధారిత ప్రయోజనాలకూ భారత్ అంగీకరించింది.
మరో వైపు, విమాన విడిభాగాలపై దిగుమతి సుంకాలను తొలగించేందుకు అమెరికా అంగీకరించడంతో, ఆ దేశ సంస్థలైన బోయింగ్, ఎయిర్‌బస్ వంటివి భారత్ నుంచి భారీ ఎత్తున విడిభాగాలను కొనుగోలు చేయడానికి మార్గం సుగమం అయింది. దీంతో భారత్ అతిపెద్ద ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్ (ఓఈఎం)గా మారనుందని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. భారత వస్తువులపై అమెరికా టారిఫ్‌లు 18 శాతానికే చేరడంతో జౌళి, రత్నాభరణాలు, ఆక్వా వంటి కార్మిక ఆధారిత రంగాలకు గట్టి ప్రయోజనం దక్కనుంది.

**హార్లే డేవిడ్‌సన్‌కు గొప్ప ఊరట**

భారత్ అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల మధ్య తయారీ రంగం, సరఫరా వ్యవస్థ భాగస్వామ్యాలను బలోపేతం చేయనుందని ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏసీఎంఏ) పేర్కొంది. ఈ ఒప్పందంలో భాగంగా అమెరికాకు చెందిన మోటార్ సైకిల్ బ్రాండ్ హార్లే డేవిడ్‌సన్‌కు భారీ ఊరట లభించనుంది. 800 సీసీ నుంచి 1600 సీసీ సామర్థ్యం కలిగిన బైక్‌లపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఎత్తివేయాలని భారత్ నిర్ణయించింది.
పూర్తిగా తయారైన వాహనాలు (సీబీయూ)గా దిగుమతి అయ్యే 1600 సీసీ వరకు సామర్థ్యం ఉన్న మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాన్ని 50 శాతం నుంచి 40 శాతానికి గతేడాది భారత్ తగ్గించింది. 1600 సీసీ మించిన బైక్‌లపై సుంకాన్ని 50 శాతం నుంచి 30 శాతానికి కుదించింది.
తాజా ఒప్పందంతో నిర్దేశిత సామర్థ్యం ఉన్న బైక్‌లకు 'జీరోడ్యూటీ' (సున్నా సుంకం) వర్తించనుంది.
అమెరికాకు ఎంత ప్రయోజనం: భారతదేశంలో ప్రీమియం బైక్‌ల మార్కెట్ పరిమితంగా ఉండగా, ఇందులో అమెరికా వాటా చాలా తక్కువ. భారత మార్కెట్ కోసం అక్టోబర్ 2020లో హీరో మోటో కార్ప్, హార్లే డేవిడ్‌సన్ భాగస్వామ్యాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

**కార్ల దిగుమతులపైనా..**

ఈ వాణిజ్య ఒప్పందం కింద అమెరికా నుంచి దిగుమతయ్యే కార్లపైనా భారత్ సుంకం రాయితీలను అందించనుంది. ముఖ్యంగా 2,500 సీసీ కంటే ఎక్కువ సామర్థ్యంగల డీజిల్ వాహనాలు, 3,000 సీసీ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న పెట్రోలు వాహనాలకు ఈ వెసులుబాటు లభించనుంది. ప్రతిగా, భారత్ నుంచి దిగుమతి అయ్యే కొన్ని వాహన విడిభాగాలపైన అమెరికా సుంకాలను తొలగించనుంది. మరికొన్నింటిపై ఇది 18 శాతంగా ఉండనుంది.
వాహన విడిభాగాలకు ప్రాధాన్యతతో కూడిన టారిఫ్ రేట్ కోటాలు, ఎంపిక చేసిన ఇన్‌పుట్‌లపై సెక్షన్ 232 సుంకాల తొలగింపునకు మార్గం సుగమం కావడం శుభ పరిణామం అని ఏసీఎంఏ అధ్యక్షుడు విక్రమ్‌పతి సింఘానియా పేర్కొన్నారు.



# ఐపీవో ఇష్యూలకు 'వాణిజ్య ఒప్పందం' జోష్

## ఈ వారంలో ఐపీఓకు రెండు కంపెనీలు
## రూ.3,800 కోట్ల నిధుల సమీకరణకు అవకాశం




గత 1218 నెలలుగా స్టాక్ మార్కెట్ దిద్దుబాటు దిశలో సాగడంతో.. పబ్లిక్ ఇష్యూకు వచ్చే విషయంలో పలు కంపెనీలు వేచిచూసే ధోరణిని అవలంబించాయి. అంతర్జాతీయంగా అనిశ్చితులు నెలకొనడం, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై సందిగ్ధత వల్ల ఐపీఓ సమయంపై ఒక నిర్ణయానికి రావడం వాటికి సవాలుగా మారింది. అయితే ఇప్పుడు భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సాకారం అవుతుండటంతో అటు స్టాక్ మార్కెట్‌కే కాకుండా, ప్రైమరీ మార్కెట్‌లోనూ జోష్‌ను తీసుకొచ్చిందని విశ్లేషకులు చెబుతున్నాయి. ఈ వారంలో రెండు కంపెనీలు ఆయ్ ఫైనాన్స్, ఫ్రాక్టల్ అనలటిక్స్ పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ రెండు సంస్థలు కలిసి మొత్తంగా రూ.3,800 కోట్లను సమీకరించాలని అనుకుంటున్నాయి. అయితే మునుపు ప్రకటించిన దానితో పోలిస్తే ఈ రెండు సంస్థలు తమ ఇష్యూ పరిమాణాన్ని తగ్గించుకోవడం గమనార్హం.
సూక్ష్మ రుణాల సంస్థ ఆయ్ ఫైనాన్స్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) 9న ప్రారంభమై 11న ముగియనుంది. ప్రతిపాదిత ఐపీఓ ద్వారా రూ.1,010 కోట్లను సమీకరించాలని కంపెనీ అనుకుంటోంది. కాగా.. డిసెంబరులో ముసాయిదా పత్రాలను సమర్పించిన సమయంలో ఇష్యూ పరిమాణాన్ని రూ.1,450 కోట్లుగా పొందుపరిచింది. తాజా షేర్ల ద్వారా రూ.885 కోట్లను, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.565 కోట్లను సమీకరించనున్నట్లు ఆ సమయంలో తెలిపింది. అయితే ప్రస్తుతం తాజా షేర్ల జారీ పరిమాణాన్ని రూ.710 కోట్లకు, ఓఎఫ్ఎస్ ద్వారా నిధుల సమీకరణను రూ.300 కోట్లకు తగ్గించింది. ఇష్యూ ధరల శ్రేణి రూ.122129.
కృత్రిమ మేధ, అనలటిక్స్ సంస్థ ఫ్రాక్టల్ అనాలటిక్స్ పబ్లిక్ ఇష్యూ కూడా 9న ప్రారంభమై 11న ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.2,834 కోట్లను సమీకరించాలని అనుకుంటోంది. ఈ సంస్థ కూడా తాజా షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణను రూ.1,279 కోట్ల నుంచి రూ.1,024 కోట్లకు తగ్గించింది. ఓఎఫ్ఎస్‌లో విక్రయించనున్న షేర్ల విలువను కూడా రూ.3,621 కోట్ల నుంచి తగ్గించి రూ.1,810 కోట్లకు పరిమితం చేసింది. ఇష్యూ ధరల శ్రేణి రూ.857900.

# రూ.15 వేలకోట్ల పెట్టుబడి.. మహీంద్రా కీలక ప్రకటన



తయారీ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా.. మహీంద్రా & మహీంద్రా మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆటోమొబైల్స్ & ట్రాక్టర్ల కోసం తన అతిపెద్ద ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించాలని ప్రకటించింది. దీనిని ఏర్పాటు చేయడానికి కంపెనీ రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి సిద్ధమైంది. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ.. విదర్భలో 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేయనుంది. దీనికి అనుబంధంగా శంభాజీనగర్‌లో 150 ఎకరాల సప్లయర్ పార్క్ కూడా ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కర్మాగారం ఏడాదికి ఐదు లక్షల వాహనాలు & లక్ష ట్రాక్టర్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. నాగ్‌పూర్‌లో జరిగిన అడ్వాంటేజ్ విదర్భ సమ్మిట్ సందర్భంగా కంపెనీ ఈ ప్రకటన చేసింది. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం & మహీంద్రా అండ్ మహీంద్రా మధ్య ఒక అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది.

# కిక్ బాక్సింగ్ సూపర్ లీగ్

- భారత్‌లో మరో సరికొత్త లీగ్..
- ఢిల్లీలో ఘనంగా లీగ్ ప్రారంభమైన వేడుకలు




**న్యూఢిల్లీ :** భారత్‌లో ఇప్పటి వరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్‌లను చూశాము. అయితే తొలిసారిగా కిక్ బాక్సింగ్ సూపర్ లీగ్(కేఎస్ఎల్) కూడా రానుంది. ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో లీగ్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్న వేళ కేఎస్ఎల్‌ను ప్రారంభించారు. భారత్‌లో కిక్ బాక్సింగ్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ లీగ్‌ను తీసుకొచ్చామని నిర్వాహకులు వెల్లడించారు.
ఈ కార్యక్రమానికి దేశంలోని క్రీడా రంగాలకు చెందిన సీనియర్ ప్రభుత్వ ప్రతినిధులు, జాతీయ క్రీడా అధికారులు, అథ్లెట్లు, కోచ్‌లు హాజరయ్యారు. 'మారుమూల క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తూ అథ్లెట్లకు కాంట్రాక్టులు, ప్రతిభకు ప్రోత్సాహకాలు అందిస్తూ భారత్‌లో కిక్ బాక్సింగ్‌కు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కేఎస్ఎల్‌ను ప్రారంభించాం. మొదటి సీజన్ లో ఎనిమిది ఫ్రాంచైజీ జట్లు ఉంటాయి. ఒక్కో జట్టులో 34 మంది ఫైటర్లు ఉంటారు. ఈ లీగ్‌లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. క్రీడాకారుల్లో 60:40 నిష్పత్తిలో పురుషులు, మహిళలు ఉంటారు. అలానే 20 శాతం అంతర్జాతీయ అథ్లెట్లు ఈ లీగ్ లో పాల్గొనే అవకాశం ఉంది. ఈ లీగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కోటి రూపాయల నగదు బహుమతి ఉంటుంది' అని నిర్వాహకులు తెలిపారు. తొలి సీజన్ 16 రోజులపాటు జరుగుతుంది. ఇందులో మొత్తం 238 బౌట్‌లు ఉంటాయి. ఓపెన్ రిజిస్ట్రేషన్లు, దేశవ్యాప్తంగా ట్రయల్స్, ఎంపిక శిబిరాలు, అధికారిక వేలం ప్రక్రియ ద్వారా క్రీడాకారుల ఎంపిక జరుగుతుంది. జట్ల యాజమాన్యాలతో క్రీడాకారులకు సీజన్ వారీగా కాంట్రాక్టులు ఉంటాయి. ఈ లీగ్‌ను ఎంతో పటిష్ఠంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కేఎస్ఎల్ సహ వ్యవస్థాపకుడు అజయ్ అడ్లఖ తెలిపారు. దీని ద్వారా అథ్లెట్స్‌కు, జట్లకు, యాజమాన్యాలకు లాభం చేకూరుతుందన్నారు. కిక్ బాక్సింగ్ అనేది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడల్లో ఒకటి. దీన్ని దాదాపు 150కి పైగా దేశాలలో నిర్వహిస్తున్నారు. ఈ ఆటను వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో జరుగుతుంది.





# టీమిండియా స్టార్ ఆటగాడికి అస్వస్థత

టీ20 ప్రపంచకప్‌లో పాల్గొంటున్న టీమిండియాను జ్వరాల పీడ వేధిస్తుంది. తొలుత బుమ్రా.. తాజాగా అభిషేక్ శర్మ వైరల్ ఫీవర్ బారిన పడ్డారు. జ్వరం కారణంగా బుమ్రా యూ ఎ స్ ఏ తో మ్యాచ్‌కు దూరం కాగా.. అభిషేక్ నమీబియాతో మ్యాచ్‌కు దూరమయ్యేలా ఉన్నాడు. అభిషేక్‌కు జ్వరంతో పాటు కడుపు నొప్పి కూడా ఉన్నట్లు తెలుస్తుంది. నమీబియాతో మ్యాచ్ ఫిబ్రవరి 12న జరగాల్సి ఉంది. ఆ సమయానికి అభిషేక్ కోలుకుంటాడో లేదో చూడాలి.
కాగా, నిన్న యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ జ్వరంతోనే బాధపడుతూనే బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో అతను దారుణంగా విఫలమయ్యాడు. ఎదుర్కొన్న తొలి బంతికే డకౌటయ్యాడు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (84 నాటౌట్) రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. స్కై మినహా భారత ఇన్నింగ్స్‌లో మిగతా వారంతా విఫలమయ్యారు. తిలక్ వర్మ (25), ఇషాన్ కిషన్ (20) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి డకౌట్లు అయ్యారు. రింకూ సింగ్ 6, హార్దిక్ పాండ్యా 5, అక్షర్ పటేల్ 14చ, అర్షదీప్ సింగ్ 4 పరుగులు చేశారు. యూఎస్ఏ బౌలర్లలో వాన్ స్కాల్విక్ 4, హర్మీత్ సింగ్ 2, మొహమ్మద్ మొహిసిన్, అలీ ఖాన్ తలో వికెట్ తీశారు.

# క్రికెట్ అభిమానులకు శుభవార్త



క్రికెట్ అభిమానులకు శుభవార్త. టీ20 ప్రపంచకప్‌లో భారత్,పాకిస్తాన్ గ్రూప్ స్టేజీ మ్యాచ్‌పై అనిశ్చితి తొలిగిపోయేలా ఉంది. తొలుత పాక్ ప్రభుత్వం ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఐసీసీ జోక్యంతో పాక్ క్రికెట్ బోర్డు ఈ మ్యాచ్ ఆడేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ప్రతినిధులు ఇమ్రాన్ ఖవాజా, ముబషిర్ ఉస్మానీ పీసీబీ అధ్యక్షుడు మొహిసిన్ నఖ్వీతో లాహోర్‌లో చర్చలు జరిపారు. ఈ చర్చల తర్వాత పీసీబీ కొన్ని షరతులపై భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించినట్లు సమాచారం.
కాగా, గత కొద్ది రోజులుగా భారత్‌పాక్ ప్రపంచకప్ గ్రూప్ స్టేజీ మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకున్న విషయం తెలిసిందే. ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ బహిష్కరణకు నిరసనగా పాక్ ప్రభుత్వం భారత్‌తో గ్రూప్ స్టేజీ మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించుకుంది. ఈ మ్యాచ్ రద్దైతే ఐసీసీ సహా ప్రపంచకప్ బ్రాడ్‌కాస్టర్లు తీవ్రంగా నష్టపోయేవారు. ఇందుకు ప్రతిగా ఐసీసీ పీసీబీపై కఠిన చర్యలు తీసుకునేందుకు అవకాశాలు ఉండేవి. చివరికి ఐసీసీ ప్రతినిధుల మధ్యవర్తిత్వంతో ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు తెలుస్తుంది. భారత్‌పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలొంబో వేదికగా జరగాల్సి ఉంది. ఇదిలా ఉంటే, ప్రపంచకప్‌లో ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో భారత్, పాక్, వెస్టిండీస్, న్యూజిలాండ్ తలో మ్యాచ్ గెలిచాయి. భారత్ యూఎస్ఏపై, పాక్ నెదర్లాండ్స్‌పై, వెస్టిండీస్ స్కాట్లాండ్‌పై, న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్‌పై విజయాలు సాధించాయి.

# 'గత్యంతరం లేక' ఆడటం లేదు! ఐసీసీకి పీసీబీ వివరణ




**దుబాయ్:** టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు పాకిస్తాన్ తిరస్కరించిన వ్యవహారాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అంత సులువుగా వదిలిపెట్టేలా లేదు. నిబంధనలు అనుసరిస్తూ అన్ని రకాలుగా పాక్‌ను ఇరుకున పెట్టేందుకు ఐసీసీ సిద్ధమైంది. భారత్‌తో మ్యాచ్ ఆడే అంశం తమ చేతుల్లో లేదని, తమ ప్రభుత్వ ఆదేశం ప్రకారం నడుచుకుంటున్నాం కాబట్టి 'గత్యంతరం లేని పరిస్థితుల్లో' తప్పుకోవచ్చని ఐసీసీ నిబంధన (ఫోర్స్ మెజూ)ను వర్తింపజేయాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వివరణ ఇచ్చింది.
అయితే ఐసీసీ దీనికి సరైన రీతిలో స్పందించింది. యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలులాంటి అనూహ్య పరిణామాలు సంభవించినప్పుడే ఈ నిబంధనన వర్తిస్తుందని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ వచ్చిందని ఐసీసీ ప్రశ్నించింది. అసలు ఇలాంటి సమస్య వచ్చినప్పుడు దానికి పరిష్కార మార్గాలు చూడటంలో కానీ, ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నించడంలో గానీ పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుందో కూడా స్పష్టం చేయాలని ఐసీసీ కోరింది. అవి సరైన కారణాలు కాకపోతే చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. దాంతో ఇరకాటంలో పడ్డ పీసీబీ కాస్త వెనక్కి తగ్గి ఈ నెల 15న భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించే అవకాశాలూ కనిపిస్తున్నాయి!

# హుసాముద్దీన్‌కు కాంస్యం



లా నూసియా (స్పెయిన్): బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో తెలంగాణ బాక్సర్ మొహమ్మద్ హుసాముద్దీన్‌కు కాంస్య పతకం దక్కింది. పురుషుల 60 కేజీల వెయిట్ కేటగిరీలో అతను సెమీఫైనల్లో ఓడిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్, ప్రపంచకప్ ఛాంపియన్ సచిన్ సివాచ్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. వీరితో కలుపుకొని మొత్తం 12 మంది బాక్సర్లు స్వర్ణం వేటలో పడ్డారు. ఇందులో 8 మంది మహిళా బాక్సర్లున్నారు. దీంతో భారత్‌కు కనీసం 12 రజతాలు ఖాయమైనట్లే! దీనికి అదనంగా మరో స్వర్ణం కూడా కచ్చితంగా భారత్ ఖాతాలో పడనుంది. ఎందుకంటే మహిళల 54 కేజీల కేటగిరీలో ఆసియా క్రీడల కాంస్య విజేత ప్రీతి పవార్, పూనమ్ ఇద్దరు భారత బాక్సర్లే తుదిపోరుకు అర్హత సాధించారు. సెమీస్‌లో పూనమ్ 4-1తో ఇవి జేన్ స్మిత్ (ఇంగ్లండ్)పై, ప్రీతి 5-0తో అయ హమ్డి (ఫ్రాన్స్)పై గెలుపొందారు.

